# Sree Satyanarayana

శ్రీ సత్య నారాయణ



కాఫి బిస్కటు - ఇవ్వాలి ॥ ఆ ॥
టెన్నిస్ కెళ్ళా లంటూగా
నేనూ వస్తానంటాను
కాదంటె మరి లేదంటె
క్యారమాడుదము - రమ్మంటూ ॥ ఆ ॥
బిస్కటు - తినవే - పాపాయి
బాయి తాగు పాపాయి
మీ నాన్నొచ్చి మిఠాయి తెచ్చి
ముద్దిమ్మంటె - యివ్వాలి
గిలిగిం తెడితె - నవ్వాలి
నవ్వక పోతే - ఫట్ ఫట్ ॥



Kesari Printing Works, Thyagarayanagar, Madras,

శ్రీ

# సత్యనారాయణ

(తెలుగుటాకీ)

# Sree Satyanarayana

(TELUGU TALKIE)

*Produced by*

## ANDHRA TALKIES

In Association with

***Messrs Chamria Talkie Distributors.***

— AT —

SREE DURGA CINETONE STUDIO
RAJAHMUNDRY

ఆంధ్రా టాకీస్ వారిచే

— తయారు చేయబడినది —

*Directed By*

# C. Pullayya

— డైరెక్టరు —

సి. పుల్లయ్య

# CREDITS

| | |
|---|---|
| CAMERAMAN | ... G. R. BHADASAVLE |
| ASST. CAMERAMAN | ... P. RAJASEKHARA RA |
| SOUND RECORDIST | ... P. L. KAPOOR |
| ASSISTANTS | ... S. V. DIVETIA<br>D. SATYANARAYANA |
| PESSIROCNG | ... K. M. PARELKAR |
| EDITING | ... G. D. JOSHI |
| ART DIRECTOR | ... B. D. KOTWAL |
| ASST. ART DIRECTOR | ... V. VENKATRAO |

| | |
|---|---|
| ఫొటోగ్రాఫరు | ... జి. ఆర్. భడసావ్లే |
| సహాయకుడు | ... పి. రాజశేఖర రావు |
| సౌండ్ రికార్డిస్టు | ... పి. యల్. కపూర్ |
| సహాయకులు | ... యస్. వి. డివేటియా<br>డి. సత్యనారాయణ |
| ప్రోసెసింగ్ | ... కె. యం. పరేల్కర్ |
| ఎడిటింగ్ | ... జి. డి. జోషీ |
| ఆర్టు డైరెక్టరు | ... బి. డి. కొత్వాల్ |
| సహాయకుడు | ... వి. వెంకట్రావు |

## *Music By*

N. PARADESI B. KUMARASWAMY

— సంగీత దర్శకులు —

నిమ్మగడ్డ పరదేశి బి. కుమారస్వామి

— పాటలు —

మహాకవి కాళ్లకూరి హనుమంత రావు

పంతులు F. T. C. I.

ఆర్కెస్ట్రా

| | | |
|---|---|---|
| యన్. పరదేశి | ... | తబలా |
| బి. కుమారస్వామి | ... | ఫిడేలు |
| కె. భుజంగ రావు | ... | హార్మోనియం |
| పి. సి. దామెర్ల | ... | ఫ్లూట్ |
| యన్. వి. సరస్వతి | ... | వీణ |
| యన్. వెంకటేశ్వర్లు | ... | క్లారనెట్ |
| షా. మహమ్మద్ | ... | కమాచ్ |

— సనాయి పాట —

జి. పైడిస్వామి సోదరులు

## పాత్రధారులు — శ్రీ సత్యనారాయణ

శ్రీ సత్యనారాయణ ... వాడ్రేవు కామరాజు బి.ఏ.

సాధుగుప్త ... వేనకకొండ రామమూర్తి బి.ఏ.

భద్రగుప్త ... కడియం మల్లయాచారి

కళావతి ... హైమవతి

లీలావతి ... లక్ష్మీనరసమ్మ

సత్రం గుమాస్తా ... యనమండ్ర రామకృష్ణయ్య

దొంగలు ... { రేలంగి వెంకట్రామయ్య
గొట్టుముక్కల కోటేశ్వరరావు }

## పాత్రధారులు — కాసులపేరు

మదనగోపాలరావు పంతులు ... కాళ్లకూరి హనుమంతరావు పంతులు F. T. C. I.

రుక్మిణీ బాయమ్మ ... సుందరమ్మ

సుందరమ్మ ... శ్రీ హరి

తులశమ్మ ... తులశమ్మ

## పాత్రధారులు — "చల్ మోహనరంగా"

నాయకి ... పుష్పవల్లి

నాయకుడు ... వాలి సుబ్బారావు

SREE

# SATYA·NĀRĀYANA

*(Synopsis.)*

[Satyanarayana Vrata" can be better styled "Satya Vrata". To perform "Satyanarayana Vrata" (Which is every man's duty) is to take an oath of truthfulness].

Sadhugupta is a rich diamond merchant of Ratnasanupur who has got every thing to make a man's life happy in this world, except a child. In great longing for children, he vows to god to perform "Sree Satya Narayana Vrata" if he is blessed with a child.

Soonafter, his wife gives birth to a beautiful daughter who is named Kalavati. Miserly Sadhugupta, to avoid expense, simply postpones performing the "Vrata".

Kalavati grows up into a beautiful woman and is married to a good, young, orphan Bhadragupta by name.

In order to train his son-in-law to be a good business man, Sadhugupta persuades his wife and daughter to take him along with him for naval trade.

They travel far on their boat disposing off their goods. One day they make their halt in a choultry at a certain town on the banks of a river.

The same night, two robbers make good of their escape from the royal palace with some precious jewellery, with the palace guards in hot pursuit after them. They, finding no way to dodge the guards cautiously enter into the choultry and place the treasure chests besides the sleeping guptas and safely escape.

Poor innocent guptas are caught by the guards as the real thieves and presented before the king who sentences them for life and further confiscates their whole property rendering Leelavati and Kalavati helpless.

The mother and daughter, weeping over their fate, go to a neighbouring town and earn their livelihood by selling fire-wood gathered from the forest.

One day, while they are returning from the forest, they see some shepherds performing "Satya narayana Vratam." The shepherds offer them "Pooja Prasad," but they refuse it as it is prepared by low caste people and go on their way.

A few paces they pass, when, suddenly, Leelavati falls down bitten by a snake. Hearing the shrieks of Kalavati the shepherds rush to the spot and rescue Leelavati. Then the mother and daughter accept the "Pooja Prasad" from the shepherds with great devotion, regretting for their refusal before.

Leelavati and Kalavati, after reaching their hut, perform "Satya Narayana vrata" for them selves, with the little money they saved from selling the fire-wood

Sadhugupta in jail realises his folly of not performing "vrata" and once again makes a firm resolve to perform it if only he can ever get a chance.

Swami Satyanarayana gets pity over them and asks the king in a dream to release them.

After coming out of the prison, Sadhugupta and Bhadragupta joyfully continue their unfinished commercial trip.

Sree Satyanarayana, in disguise as a sanyasi, approaches Sadhugupta while his boat is anchored at a certain place and questions him regarding his merchandise. Sadhugupta mistakes him as a spy and answers him that there is nothing but leaves. In order to make him suffer for telling lies, Satyanarayana turns all the precious goods and wealth in the boat into worthless leaves and

goes away. Sadhugupta wailing over this unhappy situation approaches the sanyasi alone with Bhadragupta and begs his pardon. Satyanarayana feels pity for him and changes everything in the boat to its former condition.

(Some days after, their boat reaches Ratnasanupur, their own native place.)

Leelavati and Kalavati gaining their former position again, begin to perform "Sree Satyanarayan Vratam" for the safe return of their husbands. In the middle of the "Vrata" they hear news that the boat carrying Sadhugupta and Bhadragupta is in sight. Overjoyed at the news, Kalavati, forgetting even to take "Pooja Prasad," runs to the river anxiously to meet her husband. Unhappily, before her very eyes, the boat sinks into the river along with Bhadragupta. Then comes Leelavati to her weeping daughter and makes her eat the "Prasad." Quite miraculously the sunken boat appears on the surface again with Bhadragupta safe on it.

There after Sadhugupta and Leelavati Bhadragupta and Kalavati become very devoted to Sree Swamy Satyanarayana and lead just and truthful lives.

END.

# KASULA PERU

*(Synopsis.)*

The weakness in Madanagopalrao pantulu (who is about sixty) for the other sex, is growing with his age.

He is head-over-heels with passion for Sundaramma, a poor, good, young woman and a constant visitor at his house.

He sends a love messsage to her through his widow cook, offering a kasulaperu.

Poor Sundaramma, much perturbed at heart, reveals all about this to his wife Rukmanibayamma.

Rukmanibayamma decides to teach a lesson to her husband. She sends a message through the same widow as if Sundaramma is willing for his offer.

The union of them is settled to take place at ten in the night. Pantulu buys a fine kasulaperu from the bazaar.

Very early in the night, he finishes his meals and makes up his face and moustache trying to look at his very best.

At the appointed time the widow takes him to the appointed room where there is no light.

After groping in the dark for some time, the short-sighted Pantulu finds out a cot on which a person islying fully covered. "Sundaramma—Sundaramma" he calls; but there is no reply. Thinking that she is angry with him for not yet presenting the promised kasuluperu, he slowly approaches the cot and hands it over to the person lying on the couch. Then the widow suppressing a giggle lights the lantern—And whom he finds on the cot? — Rukmani Bayamma, his own wife with kasulaperu in her neck!———

**END.**

శ్రీ

# సత్యనారాయణ.

## కథా సంగ్రహం

పూర్వం రత్నసానుపురం అనే పట్టణంలో సాధుగుప్త అనే వైశ్యు డుండేవాడు. ఆయన ఒక గొప్ప రత్నాలవర్తకుడు. అతని భార్యపేరు లీలావతి. ఆ వైశ్య దంపతులకి సంతానం ఒక్కటే కొరత పాపం!

ఒకసారి సాధుగుప్త వర్తకం నిమిత్తం పడవ ప్రయాణంచేస్తుండగా, భద్రశీలా నదీతీరంలో ఉల్కాముఖుడనే రాజు సత్యనారాయణవ్రతం చెయ్యటం తటస్థిస్తుంది. అది చూచి తానుకూడా సంతాన ప్రాప్తికి ఆ వ్రతం చెయ్యాలని సంకల్పించుకుంటాడు. తిరిగి ఇంటికి వచ్చినతర్వాత భార్యతో ఆ విషయంచెప్పి, సంతానం కలిగితే సత్యనారాయణవ్రతం తప్పక చేస్తానని మొక్కుకుంటాడు.

కొన్నాళ్లకి సత్యనారాయణస్వామి కృపచేత లీలావతి గర్భందాల్చి చక్కని ఆడశిశువుని కంటుంది. పరమానందంతో భార్య వ్రతంసంగతి భర్తకి జ్ఞాపకం చేస్తుంది. ధనవ్యయానికి లోభించి గడువులతో కాలయాపన చేస్తూవుంటాడు సాధుగుప్త.

లేక లేక కలిగిన కూతురికి కళావతి అని నామకరణం చేసి అల్లారు ముద్దుగా పెంచి పెద్దదాన్ని చేశారు. పిల్లకి యుక్తవయసు వచ్చింది. సాధుగుప్తకి వేరే మగసంతానం లేకపోవడంవల్ల, కూతుర్ని విడిచి ఉండటానికి మనసురాక, భద్రగుప్త అనే ఒక పేద వైశ్య యువకుడికిచ్చి పెళ్లిచేసి, అల్లుణ్ణి ఇల్లరికం ఉంచుకుంటాడు.

సాధుగుప్తకి ఎంతసేపూ వ్యాపారం, ధనార్జన తప్ప వేరుగొడవ లేదు. వాటిల్లో పూర్తి ఫలితం పొందటానికి అబద్ధాలాడినా తప్పులేదు అనే నమ్మకం కలవాడు.

సాధుగుప్త అల్లుడు భద్రగుప్త కులాసా పురుషుడు; సంగీత ప్రియుడు; సత్యవాది. మామగారి తత్వానికి ఇతని గుణాలన్నీ అపథ్యమే. వ్యాపారానికి లాయిక కాదని అల్లుడిలో ఉండే అభిప్రాయాలన్ని మార్చటానికెంతో బోధిస్తాడు.

వ్యాపారంలో పూర్తిగా దిగితేకాని అల్లుడిబుద్ధి మారదని, ఎలాగైతేనేమి భార్యాపుత్రికలని ఒప్పించి వ్యాపారానికి పడవప్రయాణం కట్టిస్తాడు. ప్రయాణానికి ముందు లీలావతీ భద్రగుప్తలు సత్యనారాయణ వ్రత వాగ్దానం జ్ఞాపకం చేస్తారు కాని లక్ష్యపెట్టడు.

మామ అల్లుళ్లు పడవమీద ప్రయాణంసాగిస్తూ అనేక చోట్ల వ్యాపారంచేసి, ఒకనాడు ఒక రాజుగారి ఊరు చేరుకొని, ఆ ఊరి సత్రంలో బస చేస్తారు.

ఆనాటి రాత్రి రాచనగరులో ఇద్దరు దొంగలు పడతారు. వాళ్లు నగలు దోచుకుని పారిపోతూ ఉండగా చూచి భటులు ~~వెంటాడతారు.~~ తప్పించుకొనటానికి దారిదొరకక ఆదొంగలు సత్రంలో చొరబడి, నిద్రపోతూవున్న సాధుగుప్త, భద్రగుప్తల దగ్గర నగల పెట్టెలు పడేసి పారిపోతారు.

రాజభటులు సత్రంలో ప్రవేసించి నిద్రపోతూవున్న గుప్తల ప్రక్కన దొంగసొత్తు చూచి మామ, అల్లుళ్లని ఖైదు చేసి తీసుకుపోతారు. రాజుగారు వాళ్ల నేరం ఖాయపర్చి, ఇద్దరికీ యావజ్జీవ కారాగృహవాస శిక్ష విధించి, వారి ఆస్తిపాస్తులన్నీ స్వాధీన పరుచుకుంటాడు.

ఇక్కడ పాపం మామ,అల్లుళ్లు, ఖైదు అనుభవిస్తూంటే, అక్కడ తల్లీకూతుళ్లు రాజభటులచేత వెళ్లకొట్టబడి ఇల్లూవాకిలీ లేక, నిరాధారులై, అల్లాడవలసిన కష్టగతిపట్టింది. పూలమ్మినఊళ్లో కట్టెలమ్మటానికి మనసురాక పాపం కళావతీ లీలావతులు వేరొకఊరు చేరుకొని కాలంగడుపుతూ వుంటారు.

ఒకనాడు ఊరికిదగ్గరగావున్న అడవిలో పుల్లలేరుకొని తల్లీ కూతుళ్లు తిరిగి వస్తూవుండగా, మధ్యత్రోవలో ఒకచెట్టు క్రింద గొల్లలు కొంతమంది సత్యనారాయణ వ్రతం చేస్తూ వుంటారు. వాళ్లిద్దరూ ఆవ్రతంపూర్తి అయ్యేటంతవరకూ అక్కడే ఆగుతారు. చివరకి స్వామిప్రసాదం. వీళ్లకికూడా అక్కడవున్న అందరితోపాటు ఇవ్వబోగా, తక్కువకులస్తులు వండినపదార్థం తినకూడదని నిరాకరించి వెళ్లిపోతారు.

కొంచెందూరం సాగినతర్వాత లీలావతి దారిలో పాముకరచి పడిపోతుంది. కళావతి తల్లి దుస్థితి చూచి భయపడి సహాయానికి కేకలు పెడుతుంది. గొల్లలంతా అక్కడికి పరుగెత్తుకొచ్చి పాముకాటుకి తగు చికిత్సచేసి ప్రాణం నిల్పుతారు. అప్పుడు తల్లీకూతుళ్లు ఈ ఆపదకి కారణం భగవదపచారమని తెలుసుకొని, గొల్లలిచ్చిన ప్రసాదం భక్తితో పుచ్చుకుంటారు.

లీలావతీ, కళావతులకి కూడా సత్యనారాయణవ్రతం చేసుకోవాలన్న సంకల్పం కలుగుతుంది. పుల్లలమ్మగా వచ్చిన డబ్బులతో, వాళ్లుండే కుటీరంలోనే, అతిభక్తితో వ్రతం చేస్తారు.

పాపం సాధుగుప్త, భద్రగుప్తలు ఖైదులో అనేక బాధలుపడుతూ వుంటారు. కొన్నాళ్లకి సాధుగుప్తకి తాను చేసిన సత్యనారాయణ వ్రత వాగ్దాన భంగం తెలిసివచ్చి, ఎక్కువ పరితాప పడి, అవకాశం దొరకితే ఈసారితప్పక వ్రతం నడిపి, పూర్వమాడినమాట నిలుపుకుంటానని నిశ్చయపరుచుకుంటాడు. అప్పటికి భగవంతుడికి గుప్తలమీద దయకలిగి రాజుకి కలలోకనిపించి, గుప్తలు నిరపరాధులు, వారిని వెంటనే ఖైదునుంచి తప్పించి, వారి ఆస్థిపాస్తులన్నీ తిరిగి అప్పగించవలసినదని ఆజ్ఞాపిస్తాడు.

సాధుగుప్త, భద్రగుప్తలు జైలునుంచి విడుదలవుతారు. వాపసు ఇవ్వబడ్డ తమసరుకులు తీసుకొని, మామ అల్లుళ్లు వ్యాపారం చేసుకొనటానికి బైలుదేరుతారు.

లీలావతీ కళావతులు కూడా కష్టాలలోనుంచి బైటపడి రత్నసానుపురి చేరుకుంటారు. రాజాధీనమైపోయిన ఆస్తి అంతా తిరిగిపొంది, తల్లికూతుళ్లిద్దరూ యథాప్రకారం స్వగృహంలో కాలంగడుపుతూ, తమ భర్తలరాకకి ఎదురుచూస్తూ వుంటారు.

వ్యాపారార్థం వెళ్లిన మామ అల్లుళ్లకి మంచిలాభాలు గిట్టుతాయి. సరుకులన్నీ అమ్మకమైపోయిన తర్వాత తాముసంపాదించుకున్న అపారధనంతో పడవెక్కి స్వగ్రామం బైలుదేరుతారు.

సత్యనారాయణస్వామికి గుప్తాలని పరీక్ష చెయ్యాలన్న సంకల్పం కలిగి, వాళ్లు ప్రయాణంచేస్తున్న పడవ ఒకరేవులో ఆగివుండగా, సన్యాసిరూపంలో సాధుగుప్త దగ్గరకివెళ్ళి, పడవలోవున్న సరుకేమిటని అడుగుతాడు. మారువేషంలో వున్న సత్యనారాయణస్వామిని చూచి, సాధుగుప్త దొంగగా భావించి, పడవలోవుండే సరుకంతా ఆకులలము అని సమాధానం చెబుతాడు. అంతటి అబద్ధాలకోరైన ఆసామీకారికి బాగా శాస్తిచేసే తలంపుతో "తథాస్తు" అనిచెప్పి బైలుదేరిపోతాడు. ఆసాళంగా పడవలో భద్రపర్చిన ధనమంతా విస్తరాకులు కట్టలు క్రింద మారిపోతుంది. అదిచూచి సాధుగుప్త గుండెలు బాదుకుంటూ, అల్లుడుతోకలిసి వెళ్ళి, సన్యాసికాళ్ల మీదపడి, తానుచేసిన అపరాధం మన్నించమని వేడుకుంటాడు. సత్యనారాయణస్వామికి గుప్తమీద దయ కలిగి పడవలోనున్న వస్తువులన్నీ యథారూపం పొందేటట్లు

చేస్తాడు. మామ, అల్లుళ్లు పరమానందంతో ఊరుముఖం పడ్తారు.

రత్నసానుపురంలో లీలావతీ, కళావతులు తమభర్తలు సుఖంగా ఇల్లుచేరాలని, అతిభక్తితో సత్యనారాయణ వ్రతం చేస్తారు. అదేసమయానికి గుప్తలెక్కిన పడవ అక్కడికి చేరుకుంటుంది. అల్లుణ్ణి పడవలో ధనమంతా జాగ్రతగాచూస్తూ వుండమని, మామగారు ముందుగా ఊళ్లోకి ప్రయాణ మవుతాడు. సత్యనారాయణ వ్రతం చేస్తున్న తల్లి, కూతుళ్లకి తమ భర్తలున్నపడవ రేవు చేరిన వర్తమానం తెలుస్తుంది. కళావతి భర్తవచ్చాడన్న సమాచారం తెలియగానే ప్రసాదంకూడా పుచ్చుకోడం మరచి, రేవుకి పరుగెత్తుతుంది.

కళావతి కళ్లఎదుటే ఆమెభర్తవున్న పడవ నీటిలో గుభాలున మునిగి పోతుంది. పాపం కళావతి దుఃఖానికి మేర లేదు. ఇంతలోకే తల్లి పరుగెత్తుకుంటూ వచ్చి, కూతుర్ని ఓదార్చి భగవత్ప్రసాదం తినిపిస్తుంది. అప్పుడు వెంటనే మునిగిపోయిన పడవ భద్రగుప్తతో సహా యథాప్రకారం పైకి తేలుతుంది.

అప్పటికీ సాధుగుప్త లీలావతులకి, భద్రగుప్త కళావతులకి, సత్యవ్రవర్త-లో వుండే పూర్తిమహాత్మ్యం తెలిసి బ్రహ్మానంద భరితులై శ్రీ సత్యనారాయణస్వామిని అతి భక్తి శ్రద్ధలతో కొలుస్తూ సుఖంగావుంటారు.

# కాసుల పేరు.

(సాంఘిక కథ)

మదనగోపాలరావుపంతులు వయసు మళ్ళిన విలాస పురుషుడు. ఆయనలో రసికత్వం ఏళ్లతోపాటు అభివృద్ధి పొందుతోంది. ఆయన భార్య రుక్మిణీబాయమ్మ పక్కా గడుసు ఘటం. భర్తకి అంకుశంలాంటిది.

మదనగోపాలరావుగారింటికి సుందరమ్మనే బీద బ్రాహ్మణస్త్రీ తరచువచ్చి పోతూవుండటం వాడుక. పంతులుగారి కన్ను ఆమెమీద పడుతుంది. ఎలాగైనసరే ఆమెను పొందితీరాలని నిశ్చయపరచుకుంటాడు. ఒకనాడు మెల్లిగా తమ వంటలక్క తులశమ్మను మచ్చికచేసుకొని, తనకోరికతీరిస్తే కాసులపేరు బహుమానమిస్తానని, ఆమెద్వారా సుందరమ్మకు కబురంపుతాడు.

పాపం సుందరమ్మ బహుమంచి మనిషి. ఈ కబురు వినేటప్పటికి ఆమెకెక్కడలేని కంపరం పుడుతుంది. అవమానంపట్టలేక రుక్మిణీబాయమ్మ దగ్గరకి వచ్చి పంతులుగారు చేసినపని చెప్పి దుఃఖిస్తుంది. రుక్మిణీబాయమ్మ తనభర్త కెలాగైనా

తప్పకుండా బుద్ధి వచ్చేటట్లు చేస్తానని చెప్పి ఆమెను ఓదార్చి పంపివేస్తుంది.

రుక్మిణీబాయమ్మ తులశమ్మను దబాయించి గుట్టంతా తెలుసుకొని, తనభర్త మళ్ళీ ఇటువంటి చిల్లరపనులెప్పుడూ చెయ్యకుండా వుంటానికని ఒకమంచి ఉపాయం ఆలోచిస్తుంది. సుందరమ్మకి కబురు చెప్పిన తులశమ్మచేతనే, సుందరమ్మ కాసుల పేరుకి కక్కుర్తి పడినట్లుగా సమాధానం పంపుతుంది.

పంతులుగారి ఆనందానికి పట్టపగ్గాలు లేవు. కబురందిన వెంటనే బజారుకి పోయి కాసులపేరొకటి కొనుక్కొస్తాడు. ఆరాత్రే పదిగంటలకి తనతోటమూల బంగళాలో సుందరమ్మని కలుసుకునేటట్లు తులశమ్మతో చెప్పి పంపుతాడు. ఊళ్లోప నుంచి పోవాలని భార్యని తొందరపెట్టి, ఆదరాబాదరా భోజనంకానిచ్చి, షోకులు చేసుకొని నెరిసిన మీసాలకి రంగుపట్టిస్తాడు. వంటలక్క తులశమ్మ వచ్చి, బంగళాలోకి సుందరమ్మ రాగానే పంతులుగారిని పిలుస్తానని చెప్పి వెళ్తుంది.

పదిగంట లవుతుంది కాని తులశమ్మజాడ కనపడదు. పంతులుగారికి ఆదుర్దా జాస్తి అవుతోంది. ఆఖరికి ఉండపట్ట లేక మూలబంగళాకి దారితీస్తాడు. మధ్యలో తులశమ్మ ఎదురొచ్చి పంతులుగారిని తీసుకువెళ్ళి లోపల ప్రవేశ పెడుతుంది.

అసలే పంతులుగారికి చూపానటం కష్టం; అందులో సుందరమ్మ వున్నగదిలో ఎక్కడా దీపం ఉండదు. పంతులుగారు నాలుగుప్రక్కల కలియచూచిన తర్వాత, గదిలో ప్రక్కగా మంచంమీద మునుగుపెట్టుకొని పండుకున్న మనిషిని "సుందరమ్మా" అని పిలుస్తాడు. సమాధానం రాదు. ప్రక్కనున్న తులశమ్మ, సిగ్గువల్ల పలుకలేక పోయిందని సమర్థిస్తుంది. ఒకవేళ కాసులపేరింకా చేతికివ్వలేదని బెట్టుసరి చేస్తోందేమోనని, పంతులుగారు మంచం దగ్గరకెళ్ళి కాసులపేరు అందిస్తాడు. ఇంతవరకూ మునుగులో మెదలకుండా పండుకున్న మనిషి సంతోషంతో లేచి కాసులపేరు మెళ్లో వేసుకొని కూర్చుంటుంది.

అప్పుడు తులశమ్మ ముసి ముసి నవ్వుతో దీపం వెలిగిస్తుంది. పంతులుగారు బలేవిలాసంతో మంచంమీదున్న మనిషివైపు చూస్తాడు!— ఇంకేముంది, పంతులుగారికి నిలువుగుడ్లు పడ్తాయి!— మంచంమీద మనిషి తనభార్య !— రుక్మిణీబాయమ్మ!

రుక్మిణీబాయమ్మ భర్తకి బాగా సిగ్గొచ్చేటట్లు నాలుగూ చదువుతుంది. ఆఖరికి పంతులుగారు బుద్ధివచ్చిందని లెంపలు వేసుకుంటాడు.